నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శనివారం | మే18 , 2024 | www.navatelangana.com

అగ్ని వీర్యాయు నియామకానికి రిజిస్ట్రేషన్లు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

కాన్పూర్,బెంగళూరులలో భారత వాయు సైన్యము అఖిల భారత అగ్ని వీర్యాయు (సంగీతకారుడు) నియామకం కోసం నిర్వహించనున్న నియామక ర్యాలీకి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 22 నుండి జూన్ 5 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని జిల్లా ఉపాధికల్పన అధికారి ఎస్. పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు http://agnipathvayu.cdac.in ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. 2 జనవరి 2024, 2 జులై 2007 మధ్య జన్మించి (రెండు తేదీలు కలుపుకొని) అర్హత ఉన్న అవివాహిత పురుష,స్త్రీ అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. తాత్కాలికంగా అడ్మిట్ కార్డ్ జారీ చేసిన నమోదిత అభ్యర్థులు మాత్రమే రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనేందుకు అనుమతించబడతారని తెలిపారు. రిక్రూట్మెంట్ ర్యాలీ తేదీ, సమయం తాత్కాలిక అడ్మిట్ కార్డ్ లో పేర్కొనడం జరుగుతుందని తెలిపారు.

పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

వానాకాలానికి సంబంధించి నేలను సారవంతం చేయడానికి ఉపయోగించే పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగ , జనుము విత్తనాలు మండలంలోని రైతులకు సరఫరా చేయుటకు సింగిల్ విండో ఆఫీస్ చిట్యాల లో సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగ విత్తనాలు సబ్సిడీ పోగా బస్తా కు రైతుకు ఇచ్చే ధర 1116 , ,జనుము విత్తనాలకు ఒక బస్తాకు సబ్సిడీ పోగా రైతుకు ఇచ్చే ధర 1448 ఉంటుందని పేర్కొన్నారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసు బుక్కు , ఆధార్ కార్డు జిరాక్స్ లతో సింగిల్ విండో ఆఫీస్, చిట్యాలను సంప్రదించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు తమ తమ పరిధిలోని రైతు వేదికలలో ఉన్న ఏఈఓ లను సంప్రదించాలని కోరారు.

ఎంజీయూ పరిధిలో డిగ్రీ పరీక్షలు ప్రారంభం



నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ సెమిస్టర్ల డిగ్రీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా.ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఆరవ సెమిస్టర్ హాలో మొత్తం 8954 మంది కి గాను 8314 మంది హాజరైనట్లు, మొదటి సెమిస్టర్ లో 935 మందికి గాను 832 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లకు కళాశాలల సూపరింటెండెంట్‌లకు సూచనలు జారీ చేశామన్నారు. పరీక్షలు సైతం అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు, ఫలితాలు సైతం త్వరితగతిన విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించి తనిఖీ చేశారు, హుజూర్‌నగర్, కోదాడ ,సూర్యాపేట కేంద్రాలను డా.లక్ష్మీప్రభ, డి.సంధ్యారాణి సందర్శించారు.



యోగేంద్ర మృతి పట్ల సుధాకర్ రెడ్డి సంతాపం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో సీపీఐ(ఎం) కార్యకర్త నల్లబోతు సత్తయ్య కుమారుడు నల్లబోతు యోగేంద్ర అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యోగేంద్ర చనిపోవడం సత్తయ్య కుటుంబానికి తీరని లోటన్నారు. సత్య కుటుంబాన్ని సుధాకర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని అన్నారు. సంతాపం తెలిపిన వారిలోఆ పార్టీ మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సినియర్ నాయకులు బిరెడ్డి సితారాంరెడ్డి, యండి. లతిఫ్ తదితరులు ఉన్నారు.



సర్క్యులర్ 333ను రద్దు చేయాలి

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

ఉపాధి హామీ పనుల్లో ఉపయోగించే నేషనల్ మానిటరింగ్ మొబైల్ సిస్టం పద్ధతి సర్క్యులర్ 333 ను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోల్మంతల్ పాడు గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ఉపాధి హామీ పనులకు నిధులు కుదిస్తూ ఆన్లైన్ ఫొటోస్ అప్లోడ్ పేరుతో ఉపాధి హామీ పనికి కూలీలను దూరం చేస్తుందని అదేవిధంగా కూలీలకు గడ్డపార, పారా, టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీరు వంటి సౌకర్యాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని,200 రోజుల పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, కూలీలు వి. యాదయ్య ,యాదమ్మ, శాంతి బాయి తదితర కూలీలు పాల్గొన్నారు.

నర్రా ప్రవీణ్ రెడ్డికి ఓయూ నుండి డాక్టరేట్

- పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. కూరెళ్ళ విఠలాచార్య అభినందన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రముఖ కవి, రచయిత, నవలాకారుడు నర్రా ప్రవీణ్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. నార్కట్ పల్లికి చెందిన నర్రా వెంకటలక్ష్మీ, రాంరెడ్డిల కుమారుడైన ప్రవీణ్ 2019లో జే ఆర్ ఎఫ్ సాధించి పీ హెచ్ డీలో చేరాడు. సకాలంలో తన పరిశోధనా లక్ష్యాన్ని పూర్తిచేసి విశ్వవిద్యాలయ ఆచార్యుల మన్ననలు పొందాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎస్. రఘు పర్యవేక్షణలో 'ఏనుగు నరసింహారెడ్డి సాహిత్యం- సమగ్ర అధ్యయనం' అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్ పట్టాను సాధించాడు. చిన్న వయస్సులో డాక్టరేట్ డిగ్రీని పొందిన నర్రా ప్రవీణ్ ను పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.కూరెళ్ళ విఠలాచార్య, ఎం వి. గోనారెడ్డి, వేణూ సంకోజు, డా. తండు కృష్ణ కౌండిన్య, డా. బెల్లి యాదయ్య, డా. చింతల రాకేష్ భవాని, ఏబూషి నరసింహ, పున్న అంజయ్య, చింతల యాదగిరి, డా. ఎండీ హసేనా, అభినయ శ్రీనివాస్, కూరెళ్ళ శ్రీనివాస్,చింతపల్లి వెంకన్న, నుస్రత్ అలీ, వంగాల శ్రీనివాస్ రెడ్డి వంటి ప్రసిద్ధులు అభినందించారు. జిల్లా వాసులు హర్షం వ్యక్తంచేశారు.

సల్ల యాదగిరి మృతికి సంతాపం



నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శివాజీ నగర్ లో నిరుపేద కుటుంబానికి చెందిన చర్మకారుడు సల్ల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

వేముల వీరేశం సతీమణి ఆధ్వర్యంలో

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన సల్ల యాదగిరి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

మళ్లీ.. అమ్మహస్తం..!

- రేషన్ దుకాణాల్లో పెరగనున్న సరుకులు
- సీఎం ప్రకటనతో కార్డుదారుల్లో హర్షం
- డీలర్లకు, హమాలీలకు ప్రయోజనం



రేషన్ దుకాణం మళ్లీ పూర్వ శోభనుసంతరించుకోనుందా.. నిత్యావసర సరుకుల భారం తప్పనుందా .. సీఎం ప్రకటనతో అదే నిజమనిపిస్తోంది. వీలైనంత త్వరగా రేషన్ దుకాణాల్లో సరుకుల సంఖ్య పెంచుతామని బుధవారం జరిగిన సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మళ్లీ అమ్మహస్తం తెరపైకొచ్చింది. పదేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అమ్మహస్తం పథకం కింద 8 రకాల సరు కులను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీంతో కార్డుదారులకు ప్రయోజనం చేకూరనుండగా డీలర్లు, హమాలీలకు ఉపాధి దొరకనుంది.

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పదేళ్ల క్రితం తొమ్మిది రకాల సరుకులు ఇవ్వగా ఒక్కో సరుకుకు కోత పెడుతుండటంతో నిరుపేద కుటుంబాలపై నెలకు సుమారు 13 కోట్ల రూపాయల భారం పడుతుండగా ఏటా రూ.156 కోట్ల కు పైగా కార్డుదారులు అదనంగా ఖర్చు చేస్తున్నారు. గతంలో రేషన్ దుకాణాలను మినీ సూపర్ మార్కెట్లుగా మలుస్తామని చెప్పగా.. ప్రస్తుతం ప్రభుత్వం మారడం, సరుకుల సంఖ్యను పెంచుతామని ప్రకటించడంతో ఆశలు రేకెత్తుతు న్నాయి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి ప్రభుత్వపరంగా నిత్యావసర సరుకులు ఇవ్వాలనే లక్ష్యం తో 1975-80 కాలంలో చౌక ధరల దుకాణాలను తెరపైకి తెచ్చారు. అప్పటి నుంచి పేదల నిత్యావసర వస్తువులను చేర్చుతూ పంపిణీ చేసేది. పండుగలు వచ్చినపుడు కోటా పెంచడం జరిగేది. సామాన్యు లకు భారం కాకూడదనే భావనతో ఉమ్మడి రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.185కే 8 రకాల సరుకు లు పంపిణీ చేసింది. 2014 వరకు ఒడిదుడుకుల మధ్య ఇదే విధానం సాగగా ప్రస్తుతం పరిస్థితి డోలయమానంలో పడింది. గతంలో ప్రతీకార్డుదారునికి బియ్యం, అర కిలో చొప్పున చక్కెర, కిలో కందిపప్పు, రెండు కిలోల గోధుమలు, గోధుమపిండి, పసుపు, ఉప్పు, కారం ఇచ్చేవారు.

ప్రస్తుతం రెండే సరుకులు...

కార్డుదారులకు సరుకుల సంఖ్య ఏటేటా తగ్గడం ఆందోళనకు గురి చేస్తోంది. తొలుత పామాయిల్ తదుపరి కందిపప్పు అనంతరం గోధుమలు, ప్రస్తుతం చక్కెర సరుకులకు మంగళం పాడటంతో ఇక రేషన్ దుకాణాలు ఎందుకన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. నల్లగొండ జిల్లాలో 997 రేషన్ దుకాణాలు ఉండగా 466061 లక్షల కార్డుదారులున్నారు. అందులో ఆహార భద్రత కార్డులు 435880, అంత్యోదయ కార్డులు 30118, అన్నపూర్ణ కార్డులు 63 ఉన్నాయి. కార్డుదారులకు ప్రతినెల రేషన్ షాపుల ద్వారా 6785 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా జరుగుతుంది. కేవలం అంత్యో దయ అన్నపూర్ణ కార్డుదారులకే చక్కర సరఫరా చేసేవారు. అది కూడా గత సంవత్సర కాలం నుండి నిలిపివేశారు.

డీలర్లకు ఉపాధి

వాస్తవానికి నిత్యావసర సరుకుల ధరలు పెరుగు తున్న క్రమంలో రేషన్ దుకాణాల్లో అవసరమున్న సరుకులు అందుబాటులో ఉంచాల్సి ఉండగా తదనుగుణంగా చర్యలు కరవయ్యాయి. 1984లో నిర్ణ యించిన కమీషనే గత అక్టోబర్ వరకు కొనసాగింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం క్వింటాలు బియ్యానికి 70 పైసలు ఇచ్చే కమీషన్‌ను రూ.1.40 చేసింది. ఇక ఖాళీ సంచుల ద్వారా సుమారు 2000 వరకు వస్తుంది. ఈ ఖాళీ సంచులను గతంలో ప్రభుత్వమే 21 రూపాయలకు కొనుగోలు చేసేదని, ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో బయట వ్యాపారులకు 15 రూపాయలకు విక్రయించాల్సి వస్తుందని డీలర్లు పేర్కొంటున్నారు.మొత్తంగా సగటు డీలర్లకు వచ్చే ఆదాయం అరకొరనే అద్దె, ఇతరత్రా ఖర్చులు పెరుగుతుండగా ఇక మిగిలేది శూన్యం.సీఎం ప్రకటనతో మళ్లీ పాత రోజులు వస్తాయని, ఉపాధి మెండుగా ఉంటుందని డీలర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చిన్నారికి అండగా నిలిచిన ఆపద్బాంధవ్ ఫౌండేషన్ టీం

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



పాపకి గుండె లో రంధ్రం ఉందని తెలుసుకొని మెరుగైన వైద్యం కోసం చిన్నారికి ఆపద్బాంధవ్ ఫౌండేషన్ టీం అండగా నిలిచింది. నల్లగొండలోని శివరామ్ నగర్ కు చెందిన చిలుకూరి శంకరా చారి స్వాతి దంపతుల ఏడాది పాపకు గుండెలో రంధ్రం ఉందని తెలుసుకొని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్‌లో వైద్యం చేయించారు. ఇప్పటి వరకు ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేసి వైద్యం చేయించిన కానీ ఆ చిన్నారికి ఏమాత్రం నయం కాలేదు. అపరేషన్ కోసం శంకరాచారి మన ఆపద్బాంధవ్ ఫౌండేషన్ వారిని సహాయం కోరారు. ఆపద్బాంధవ్ ఫౌండేషన్ వారు వెంటనే స్పందించి వాట్సాప్ స్టేటస్ ద్వారా రూ.43వేలు సేకరించి నార్కట్ పల్లి ఎస్ ఐ అంతిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం శంకరాచారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవు ఫౌండేషన్ అధ్యక్షుడు పంజాల శశి కుమార్ , ఉపాధ్యక్షుడు పొట్టపంగి గణేష్, జనరల్ సెక్రటరీ జక్కుల స్వప్న , జాయింట్ సెక్రెటరీ బాజ అరుణ్, కార్యదర్శి దూదిమెట్ల సాయికుమార్, కోశాధికారి రమోజు శ్రీకాంత్ , ఎక్సక్యూటివ్ మెంబర్ కట్ట బోయిన శివ కుమార్ యాదవ్ , కానిస్టేబుల్ శ్రీనివాస్, చెరుకు శ్రీకాంత్, బుద్ధ శ్రీకాంత్, అనిల్ కుమార్ ,హరీష్ , ఈశ్వర్ ఇతరులు పాల్గొన్నారు.

దళిత బాలిక ఆత్మహత్యకు కారణమైన..

యశ్వంత్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

దళిత బాలిక ఆత్మహత్యకు కారణమైన యశ్వంత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన దేశ బోయిన యశ్వంత్ ఉట్లపల్లి గ్రామానికి చెందిన క్లాస్మేట్ గా ఉన్న దళిత బాలిక ఇంట్లో అక్రమంగా జొరబడి బాలికను కొట్టి, హింసించి, సెల్ గుంజుకుని అవమానపరిచి వెళ్లిపోయాడని పేర్కొన్నారు. అవమానం భరించలేక బాలిక ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని పేర్కొన్నారు. ఆత్మహత్యకు కారణమైన యశ్వంత్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో బాలికల పై, దళిత గిరిజన నిమ్నజాతి స్త్రీల పై దాడులు దౌర్జన్యాలు అధికమయ్యాయని పేర్కొన్నారు. అమ్మాయి మృతికి కారణమైన యశ్వంత్ పై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం, హత్యా నేరం నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎస్పీ చందన దీప్తిని కోరారు.

గుండ్రాంపల్లి గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్



నవతెలంగాణ -చిట్యాల టౌన్

మండలంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయం ఆధ్వర్యంలో చిత్రలేఖనం , వివిధ అంశాలపై శుక్రవారం సమ్మర్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త ఏభూషి నరసింహ హాజరై విద్యార్థులకు తెలుగు భాషకు ఉన్నటువంటి గొప్పతనాన్ని వివరించారు. చిత్రాలు ఎలా వేయాలో నేర్పించారు. ఆనంతరం గ్రంథాలయ అధ్యక్షులు నరసింహను శాలువతో సన్మానించి, గుండ్రంపల్లి గ్రామ చరిత్ర పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అనుముల శ్రీనివాస్, బాల చిత్రకారిణి బోడిగే కీర్తి, గరిశే అంజయ్య గ్రామస్తులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2024 - 25 కు సంబంధించిజిల్లాలోని ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవెలబుల్ స్కీం కింద ఇంగ్లీషు మీడియం 1వ, తరగతి (డేస్కాలర్) 5వ, తరగతి (రెసిడెన్షియల్)లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలనుఉప సంచాలకులు (షెడ్యూల్డు కులముల అభివృద్ధి) శాఖ, నల్లగొండ జిల్లా కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని,పూర్తిచేసిన దరఖాస్తు ఫారం ను జూన్ 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా అందజేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థుల కుటుంబ సభ్యులలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందుగాని, గతంలో బెస్ట్ అవెలబుల్ స్కీం కింద గాని చదువుతున్నట్లు అయితే దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపారు. దీనికి సంబంధించిన జూన్ 11న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో డ్రా తీసి విద్యార్థులు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. 1వ తరగతి యందు దరఖాస్తు చేసుకొనుటకు 1 జూన్2018 నుండి 31 మే2019 వరకు జన్మించిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000 లోపు గ్రామీణ ప్రాంతములలో నివసించే వారికి, రూ. 2,00,000 లోపు పట్టణ ప్రాంతములలో నివసించే వారికి ఉండాలని, 1 ఏప్రిల్ 2024 తరువాత మీ సేవా ద్వారా పొందిన కుల, ఆదాయ,ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డు, జనన ధృవీకరణ, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేయాలని తెలిపారు. సూచించిన తేదీ అనంతరం వచ్చిన దరఖాస్తులను స్వీకరించబడదని స్పష్టం చేశారు.

టీపీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి : లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

టీపీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల విషయంలో తీరని అన్యాయం చేసిందని, ఇప్పటికే అగ్రకులాలకు ముఖ్యమంత్రి పదవి,ఎస్సీ లకు ఉప ముఖ్యమంత్రి ఇచ్చారని పేర్కొన్నారు. 55 శాతం ఉన్న బీసీలకు ఖచ్చితంగా టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. స్వాతంత్ర్యం అనంతరం రాజకీయ అధికారాన్ని అగ్రవర్ణాలు అనుభవిస్తూ, సహజ వనరులను గుప్పిట్లో పెట్టుకొని సమాజం పై ఆధిపత్యం చెలాయిస్తున్నాయని, సమర్ధవంతంగా పని చేస్తున్న బీసీ నేతలను ప్రజాదరణ పొందితే ఎక్కడ ముఖ్యమంత్రి అవుతారేమోననే భయంతో అవినీతి ముద్ర వేసి తొలగిస్తున్నారని పేర్కొన్నారు.

24న చెరువు గట్టు హుండీ లెక్కింపు

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువు గట్టు లో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తు లు సమర్పించిన కానుకల హుండీని ఈనెల 24న లెక్కించనున్నట్టు ఆలయ ఈవో నవీన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మున్సిపల్ కార్మికులను పరామర్శించిన జిట్ట నగేష్

నవతెలంగాణ- చిట్యాల టౌన్

తేనెటీగల దాడికి గురైన మున్సిపల్ కార్మికులను సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పరామర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో శుక్రవారం విధులు నిర్వర్తిస్తున్న మున్సిపల్ కార్మికులను తేనెటీగలు చుట్టుముట్టాయి. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మున్సిపల్ వర్కర్స్ జిట్ట మనెమ్మ, రుద్రవరం అండాలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని నగేష్ డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సీపీఐ(ఎం) మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జడల నర్సింహా,పాల లక్ష్మయ్య, బాకీ అండాలు, శోభ, ధనలక్ష్మిముత్తయ్య, శేఖర్,వెంకటేష్, కిషన్ తదితరులు ఉన్నారు.

యువతకు పెద్దపీట వేయాలి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొరివి శివరాం.. కోరారు. గురువారం రాత్రి హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. గడిచిన శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున పార్టీ బలోపేతం కోసం కృషి చేసిందని పనిచేసిన వారిని గుర్తించి సముచిత స్థానం కల్పించాలని కోరారు.

ఉపాధి హామి కూలీ మృతి

నవతెలంగాణ -అడవిదేవులపల్లి



ఉపాధిహామి కూలీ మృతిచెందిన సంఘటన మండలంలోని బంగారుకుంటతండాలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బంగారుకుంట తండాకు చెందిన కుర్ర చంప్లీ (59) శుక్రవారం ఉపాధి హామి పనులకు వెళ్లింది. పనులను ముగించుకొని సుమారు 11.30 గంటలకు తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కండ్లు తిరిగి కిందపడిపోయింది. తోటి కూలీల సహాయం తో హాస్పిటల్ తరలించగా ఆమె మృతిచెందినట్టు తెలిపారు.

తీన్మార్ మల్లన్నకు బీసీ సంక్షేమ సంఘం మద్దతు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 27న జరగనున్న నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు బీసీ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీ సోదరులు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు,బండి నాగేశ్వర్‌రావు, సీనియర్ న్యాయవాది ఉదారి యాదగిరి ,సత్య నారాయణ, కొట్టు శేఖర్, సింగారపు వెంకటేశ్వర్లు,కర్నే కృష్ణ, నందిగామ ముక్కంటి, తదితరులు పాల్గొన్నారు.



'అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్‌మీడియా పాత్ర కీలకం'

నవతెలంగాణ-తుంగతుర్తి

అసెంబ్లీ ఎన్నికల్లో టీపీసీసీ సోషల్ మీడియా పోషించిన పాత్ర కీలకమంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోషల్‌మీడియా కోఆర్డినేటర్స్‌ను అభినందించారు.ఈ మేరకు తుంగతుర్తి మండలకేంద్రానికి చెందిన సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్‌ను అభినందించారు.ఈ మేరకు ఆయన తుంగతుర్తిలో శుక్రవారం మాట్లాడారు.హైదరాబాద్‌లో జరిగిన టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ మీట్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని తనను అభినందిం చారన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కూడా సోషల్ మీడియా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం దక్కుతుందని తెలిపారన్నారు.





ఆలయ నిర్మాణానికి రూ.51 116 విరాళం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణవాసి ముక్క నర్సింహారావు, ఆయన కుమారులు ముక్క పృథ్వీ,పునీత్ మట్టపల్లిలోని కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం రూ.51116 విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా గెల్లి విద్యాసాగర్ మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ఆలయ నిర్మాణానికి విరాళాలిచ్చి ఆలయనిర్మాణం పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాసవిసేన మహిళ అధ్యక్షురాలు తమ్మనసుజాతనాగేశ్వరరావు,ఓరుగంటి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రెండు రోజుల నుండి రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్న చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ కల్లాలలో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి పోయిందని, పండ్ల తోటలు, మామిడి, సపోట, బొప్పాయి తదితర కాయలు ఈదురు గాలులకు నేలమట్టమై తీవ్ర నష్టం వాటిలిందన్నారు.తడిసిన ధాన్యాన్ని షరతుల్లేకుండా కొనుగోలు చేయాలని కోరారు.సన్నరకం, దొడ్డు రకం అని తేడా లేకుండా క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనంతల మల్లేశ్వరి, గీత పనివారల జిల్లా అధ్యక్షులు కొండ కోటయ్య, మాజీ సర్పంచ్ నంద్యాల రాంరెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కోసం.

25న కౌన్సెలింగ్

- **తుంగతుర్తి గిరిజన సంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి**

నవతెలంగాణ-తుంగతుర్తి



2024-25 విద్యా సంవత్సరానికి గాను మిర్యాలగూడలో గల అవంతిపురం గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలాల్లో(సీఓఈ)స్పాట్ అడ్మిషన్ల కోసం ఈనెల 25న సంప్రదించాలని తుంగతుర్తి గిరిజన సంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివి పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులతో పాటు,ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓసీ విద్యార్థులకు పదవ తరగతిలో సాధించిన జీపీఏ ప్రాతిపదికన అడ్మిషన్లు ఇస్తామన్నారు.కౌన్సెలింగ్‌కు హాజరయ్యే వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు,రెండు సెట్ల జీరాక్స్ కాపీలు,4 పాస్ ఫొటోలు తీసుకొని ఉదయం 9 గంటల వరకు రావాలని సూచించారు.ఎంపీసీ,బైపీసీ, సీఈసీ గ్రూపులలో గల ఖాళీ సీట్ల కోసం, స్పాట్ అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్ జరుగుతుందని తెలిపారు.

నేడు లింగాలలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపి ఆధ్వర్యంలో శనివారం స్వయం కృషి సొసైటీ, ది రైట్ వే ఆఫ్ గ్లోబల్ ఆర్గనైజేషన్ కామినేని హాస్పిటల్ నార్కట్‌పల్లి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గోపి కృష్ణ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని దూపహాడ్ గ్రామం నుండి ఆటో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ క్యాంపులో జనరల్ వ్యాధులు, బీపీ, షుగర్, కంటి శస్త్ర చికిత్స, పరీక్షలు నిర్వహించబడుతాయని తెలిపారు.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 331వ సమాధి ఘట్టం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని ధర్మాపురం గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన (సమాధి ఘట్టం రోజు) సందర్భంగా శుక్రవారం బుర్రకథ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోడిశెట్టి సైదులు, తాడూరి శ్రీనయ్య, సాలం కృష్ణయ్య, తాడూరి వెంకన్న, యడ్ల ప్రేమేందర్, చేరాలభాస్కరాచారి, చెవుగాని అంజయ్య, గ్రామ విశ్వకర్మలు బుర్రకథ కళాకారులు పాల్గొన్నారు.



అడ్మిషన్ల కోసం...ఆరాటం!

- అడ్మిషన్ల కోసం పలు ప్రయివేట్ కళాశాలల హడావుడి
- పీఆర్వోలు, ఉపాధ్యాయుల ద్వారా తల్లిదండ్రులకు ఫోన్లు
- ముందస్తుగా అడ్మిషన్లు చేసుకుంటే ఫీజులో రాయితీ అంటూ..
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కళాశాలలు
- విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల వల

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ల కోసం పడుతున్న హైరానా అంతాఇంతా కాదు. అందులో పేరుమోసిన విద్యాసంస్థలు ముందువరుసలో ఉన్నాయి.ఇంటర్, పది పరీక్షల ఫలితాలు విడుదలైనప్పటి నుండి పలు కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ల కోసం ఆరాటపడుతున్నాయి.జిల్లా కేంద్రంలో విద్యా సామ్రాజ్యాన్ని తమ గుప్పిటపట్టి.. విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులను మోసం చేస్తూ కొన్ని కార్పొరేట్‌కళాశాలలు ఒక మాఫియాముఠాగా తయారయ్యాయి. పారదర్శకంగా ఉండాల్సిన విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా..అడిగే నాథుడు లేకపోవడం గమనార్హం. జిల్లాకేంద్రంలోని పలు ప్రయివేట్‌పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల సమాచారాలు, తల్లిదండ్రుల ఫోన్‌నెంబర్లు సేకరించి విద్యార్థులను తమకాలేజీల్లో చేర్చుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడైతే ఫీజుల్లో ఆఫర్లు ఉన్నాయంటూ ఆశ చూపుతున్నారు.నిబంధనల ప్రకారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు మాత్రమే విద్యార్థులను చేర్చుకోవాలి. కానీ ఆ నిబంధనలను కొన్ని కళాశాలలు పట్టించుకోవడం లేదు.

రాయితీ పేరుతో పీఆర్వోలు, ఉపాధ్యాయులు పడుతున్న హైరానా...

ఉపాధ్యాయులు, ఉద్యోగులు అప్పుడే తమ వ్యాపారాన్ని ప్రారంభించారు. పదో తరగతి,ఇంటర్ విద్యార్థుల సమాచారం, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరించి వచ్చే విద్యా సంవత్సరంలో తమ కళాశాలలో విద్యా సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు అడ్మిషన్ల కోసం వల విసురుతున్నారు.ఈ క్రమంలో విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులను పలు కమీషన్లకు ఆశపెడుతున్న కొందరు ప్రభుత్వ కళాశాలలు ఒక మాఫియా ముఠాగా ఏర్పడినట్టు తెలుస్తోంది.ప్రయివేట్ ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలోనే పారదర్శకంగా ఉండాల్సిన విద్యార్థుల సమాచారాన్ని ప్రయివేట్ కళాశాలలకు చేరవేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు కళాశాలలు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి.కళాశాలల నుంచి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి తమ కళాశాలలో చేర్పించండి అంటూ కళాశాలలు అడ్మిషన్ల కోసం ఆఫర్లు కూడా ఇస్తున్నట్టు సమాచారం. జిల్లాలోని ఇతర ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కార్పొరేట్ కళాశాలు కమీషన్ల ఆశ చూపుతుండడంతో ఆయా ప్రయివేట్ పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థుల జాబితాలు, వారి తల్లిదండ్రుల ఫోన్‌నెంబర్లను ఈ కళాశాలల యాజమాన్యాలకు అందిస్తున్నట్టు తెలుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలలను పటిష్ఠం చేసేందుకు కార్యాచరణ చేస్తున్నా.. ప్రయివేట్ కళాశాలలో అడ్మిషన్లు ముగిసిన తర్వాత ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుండడం ఇబ్బందికరంగా మారిందని చెప్పొచ్చు.

ప్రయివేట్ కాలేజీల పీఆర్వోలు విద్యార్థుల అడ్మిషన్ల కోసం.. ఆరాటం !

విద్యార్థుల సమాచారాలు, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరించి విద్యార్థులను తమ కాలేజీల్లో చేర్చుకునేందుకుఆయా కళాశాలల పీఆర్ఓలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పుడైతే ఫీజులో ఆఫర్లు



ఉందంటూ ఆశ చూపుతున్నారు. నిబంధనల ప్రకారం నూతన విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు మాత్రమే విద్యార్థులను చేర్చుకోవాలి. కానీ ఆ నిబంధనలను హైదరాబాద్‌లోని కార్పొరేట్ కళాశాలలు పట్టించుకోవడం లేదు.

కాసుల కోసం కక్కుర్తి తప్ప...

కాసుల కోసం కక్కుర్తి తప్ప..విద్యార్థుల బాగోగులు.. వారికి విద్యాబుద్ధులు చెప్పడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపని కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు వల విసురుతున్నాయి.పీఆర్వోలు, సూపరింటెండెంట్లతో, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడించడం, పిల్లలను తమ వైపునకు తిప్పుకొనేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కొన్ని ప్రయివేట్ కళాశాలలు సిబ్బందితోనే అడ్మిషన్లు బుక్ చేసుకునేందుకు కసరత్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో పీఆర్వోలకు కమీషన్లు కూడా పోటీ పడి పెంచుతున్నట్టు తెలుస్తోంది. ముందుగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థికి రూ.7 వేల ఆఫర్ ఇవ్వడంతో పాటు, అడ్మిషన్లురాయించే పీఆర్వోలు, ఉపాధ్యాయులకు ఒక్కో విద్యార్థికి రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు కమీషన్ అందిస్తున్నారు.అంతే కాదు ఎక్కువసంఖ్యలో అడ్మిషన్లు ఇస్తే అదేస్థాయిలో కమీషన్ కూడా పెంచుతామని ఆఫర్లు ఇస్తున్నట్టు తెలుస్తోంది.అదేవిధంగా తల్లిదండ్రులను కలిసి తమ కాలేజీల్లో చదివితే ఎంఎస్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ నీట్ కోచింగ్ ఇస్తామని, సీటు గ్యారంటీ అని చెప్పి అడ్మిషన్లు చేయిస్తున్నారు. అయితే ప్రభుత్వ జూనియర్‌కాలేజీల్లో ఎలాంటి కోచింగులేకుండా కేవలం ఇంటర్ విద్యాబోధనే ఉండడంతో తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రయివేట్ కళాశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు.దీంతో ప్రయివేట్ కాలేజీలకు దీటుగా ఇంటర్‌విద్యను బలోపేతం చేస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు..నీటి మూటలుగానే మిగులుతున్నాయి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందమైన భవనాలు, అన్ని అర్హతలున్న లెక్చరర్లు, ల్యాబ్లు, ఇతర సౌకర్యాలున్నా..ఇంజనీరింగ్, మెడికల్ కోచింగ్‌లు లేకపోవడం కూడా ఇందుకు ఒక కారణంగా మారింది.

ఉప్పును తగ్గిద్దాం.. బీపీని కంట్రోల్‌లో పెట్టుకుందాం

- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం**

నవతెలంగాణ-సూర్యాపేట

ఉప్పును అధికంగా వాడడం వల్ల అధికరక్తపోటు, గుండెజబ్బులు, గుండెపోటు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నదని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని వైద్య ఆరోగ్య శాఖ అధికారి వైద్య సిబ్బందికి బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తపోటుని తరచుగా పరీక్షించుకోవాలని, అధిక రక్తపోటు ఉన్నవారు ప్రతిరోజు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు.రోజుకు ఒక టీ స్పూన్ కంటే ఎక్కువ ఉప్పు తింటే రక్తపోటు పెరుగుతుందని చెప్పారు. 5 గ్రాముల పరిమితి కంటే ఉప్పు తీసుకుంటే అధిక ముక్కు ఉంటుందని ఎక్కువ ఉప్పు కలిగిన ఆహార పదార్థాలు తినడం వల్ల అన్నాశయ క్యాన్సర్, ఊబకాయం, ఆస్టియో పోరోసిస్, మెనియర్స్, మూత్ర పిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు.జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం అరగంట వ్యాయామం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ జయ శ్యాంసుందర్, సాంబశివరావు, అంజయ్య, శ్రీనివాస్, యమున, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల వేధింపులు ఆపాలి

- **వేధింపులు కొనసాగితే ఉద్యమం తప్పదు**
- **రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్**

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులు, దాడులు, వేధింపులను వెంటనే నిలిపివేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాహుల్‌హెగ్డేను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంతో పాటు జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ అక్రమ కేసులు,దాడులు, వేధింపులను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. కొంతకాలంగా జరుగుతున్న అధికార పార్టీ ఆగడాలు, వారికి సహకరిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కొంతమంది పోలీసు అధికారులు ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తూ అసభ్య పదజాలంతో దూసిస్తున్నారని ఆరోపించారు. వివిధ పనుల విషయంలో గ్రామస్తుల తరపున పోలీస్‌స్టేషన్లకు వెళ్తే నిల్చోబెట్టి పరుష పద జాలంతో అవమానిస్తున్నారని విమర్శించారు.చిన్న చితక విషయాలకు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుండడం సరికాదన్నారు.తమ ప్రభుత్వ హయాంలో ఒక్క రాజకీయకేసూ నమోదు కాలేదన్నారు.వేధింపులు ఇలానే కొనసాగితే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.బీఆర్ఎస్ శ్రేణులపై దాడులను సహించే ప్రసక్తే లేదన్నారు.అక్రమ అధికారుల చిట్టా త్వరలోనే బట్ట బయలు చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ న్యాయవిభాగం నేతలు జటంగి వెంకటేశ్వర్లు, గొండ్రాల అశోక్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం రక్షణకు ఉధృత ఉద్యమాలు

- ఉపాధి హామీ అవకతవకలపై మే 31న మండల కేంద్రాల్లో ఆందోళన
- చట్టం రక్షణకు 24 నుండి జూన్ 8 వరకు మోటార్ సైకిల్‌యాత్రలు
- జూన్ 10న కలెక్టరేట్ ముట్టడి
- వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా ఉపాధి హామీ చట్టం రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని,ఆ చట్టం రక్షణకు ఉధృత ఉద్యమాలు చేపడతామని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు.శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన పదేండ్లకాలంలో ఉపాధిహామీ చట్టం రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని విమర్శించారు.ఈ చట్టాన్ని రక్షించుకోవడం కోసం మే 31న జిల్లావ్యాప్తంగా అన్ని మండలకేంద్రాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు. మే 24 నుండి జూన్ 8వ తేదీ వరకు సూర్యాపేట జిల్లావ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో మోటారుసైకిల్‌యాత్రలు నిర్వహించి సమస్యలు అడిగి తెలుసు కుంటామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉపాధి కూలీలతో జూన్ 10న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగి రాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకొచ్చిన తర్వాత ఉపాధిహామీ చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చి కూలీల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఏప్రిల్, మే, జూన్, జూలై నెలలో కూలీలందరికీ ప్రభుత్వం సమ్మర్ అలవెన్స్ ఇచ్చేదని,ఈ అలవెన్స్‌ను బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడం మూలంగా కూలీలకు వేసవిలో కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా రోజు కూలి రూ.600 ఇచ్చి, ఏడాదికి 200 రోజులు పని దినాలు కనిపించాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు తాగునీరు, మెడికల్ కిట్టు, టెంటు, పారా, గడ్డపార, తట్టవంటివి లేవన్నారు.పెండింగ్‌లో ఉన్న మెడికల్‌బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా పాన్‌కార్డు లేదనే సాకుతో కూలీలకు రావాల్సిన ఉపాధివేతనాలను తపాలాఅధికారులు ఆపివేస్తుండడం సరికాదన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అనుసరించిన బీజేపీకి ఓటమి తథ్యమని జోస్యం చెప్పారు.ఈ సమావేశంలో సీఐటీయూ కార్యదర్శి మిట్టగణుపుల ముత్యాలు, ఒగ్గుసైదులు, వ్యవసాయకార్మికసంఘం నాయకులు వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



దిగొచ్చిన యంత్రాంగం.. కొనుగోళ్లు షురూ



నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు నవతెలంగాణ పత్రికలో ప్రచురిస్తున్న విషయం తెలిసిందే. దీని ఫలితంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ స్పందించి లారీలను, సరిపడా హామలీలను అందుబాటులో ఉంచి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసింది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తున్నామని అధికారులు తెలిపారు. వచ్చే కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్లను ఇంకా వేగవంతం చేయాల్సి ఉంది.

ప్రభుత్వ, ప్రయివేట్ ఐటీఐలలో మొదటి విడత అడ్మిషన్లు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రభుత్వ, ప్రయివేట్ ఐటీఐలలో మొదటి విడత అడ్మిషన్లను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25/26 సంవత్సరానికి గానూ మొదటి విడత అడ్మిషన్లకు జూన్ 10, 2024 వరకు వెబ్సైట్ https://iti.telangana.gov.in నందు అర్హులైన (8వ, 10వ తరగతులు పాసైన) ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్లో 100 రూపాయల ఫీజుతో దరఖాస్తు చేసుకోగలరనీ, దరఖాస్తు చేసుకున్న తదుపరి మీకు అలాట్మెంట్ అయిన ఐటీఐ ట్రేడ్ కల్గిన అలాట్మెంట్ కాపీతో పాటు, అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జీరాక్స్ సెట్‌తో రాగలరని, ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుజయ్ కుమార్ కోరారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు రైతుల ఇబ్బందులపై వెంటనే స్పందించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ



భువనగిరి రూరల్..

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం స్థానిక శాసనసభ్యులు తగిన విధంగా స్పందించి వడ్లను కొనుగోలు చేసే విధంగా అన్ని విధాలుగా బాధ్యత తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భువనగిరి మండలం ఐకెపిని సందర్శించిన అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ భువనగిరి మండల తహిశీల్దార్ అంజిరెడ్డికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఆరుగాలము కష్టపడి కరువులో బోరుబావులు అడగండి, సగం చేలు ఎండిపోయి, పెట్టిన పెట్టుబడులు ఎల్లక అనేక అవస్థలతో ఉన్న కాస్త పండిన పంటను కోసి ధాన్యాన్ని మార్కెట్‌కు తెచ్చి 60 రోజులు గడుస్తున్నా.. సరిగా కొనుగోలు చేయక వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునే నాధుడే కరువయ్యాడని నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు. గత పాలకులు రైతులను ఇబ్బంది పెడితే నేను అన్ని విధాలుగా ఆదుకుంటానని అనేక మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని సరిగా కొనటం లేదని ప్రశ్నించారు. రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే జిల్లా కలెక్టర్, యంత్రాంగం, ఓట్లు వేసుకుని గద్దెనెక్కిన శాసనసభ్యులు ఎందుకు మార్కెట్లను సందర్శించి రైతుల బాధలను తీర్చడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని మార్కెట్ కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, లారీల కొరతను, గన్ని బ్యాగుల కొరతను వెంటనే నివారించాలని, తరుగు పేరుతో క్వింటాకు 5 కిలోల చొప్పున మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దానిని అరికట్టాలని, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు రైతుల బాధలు పట్టించుకోని ధాన్యం కొనుగోలును వేగవంతం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, కొండా అశోక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొల్లెపల్లి కుమార్, మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, అనాజపురం శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేష్, నాయకులు గంగనబోయిన బాల నరసింహ, బొల్లెపల్లి స్వామి, బొల్లెపల్లి కిషన్, కడారి కృష్ణ, పిట్టల శ్రీశైలం, కడ మంచి రవి, అంజయ్య, రైతులు శ్రీరామ్ శ్రీశైలం, పున్నమ్మ, యాదయ్య, పోషయ్య పాల్గొన్నారు.

బీబీనగర్: ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అకాల వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా తీసుకోవాలని, క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ తాహశీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏకేపీ, పీఏసీఎస్ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యాన్ని రాశులుగా పోసి రెండు నెలలు గడుస్తున్నా కొనుగోలు వేగవంతం చేయకుండా అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉందన్నారు. రోజుల తరబడి రైతులు రాశుల వద్ద కాపలా కాయాల్సి వస్తుందని మండిపడ్డారు. వానకాలం సిజన్ ప్రారంభమై దున్నకాలు ప్రారంభంమైనవి కావున రెండు రోజుల్లో ధాన్యాం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పార్టీ రైతుల పక్షాన నిలబడాలని, ఈ సీజన్లో రైతుకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ కల్పించి హామీ నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల నాయకులు బండారు శ్రీరాములు, టంటం వెంకటేష్, మంద కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్‌లో..



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, రైతుసంఘం మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ధర్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం), రైతుసంఘం మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సందర్శించి, ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు సుమారుగా 20 రోజుల నుండి ధాన్యాన్ని మార్కెట్‌లో పోసి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాలన్నారు. ఎన్నికల ముందు వరికి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మాట మార్చి రైతాంగాన్ని మోసం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేయాలని కోరారు. రానున్న వర్షాలకు ధాన్యం మరింత తడవకుండా తగు ఏర్పాట్లు చేసి తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో సీపీఐ(ఎం), రైతుసంఘం ఆధ్వర్యంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోశిక కరుణాకర్, ఉష్కాగుల శ్రీను, బత్తుల లక్ష్మయ్య, దాసు, భావండ్లపల్లి స్వామి, నెల్లికంటి నర్సింహా, కలకుంట్ల శివకుమార్, బొమ్మకంటి కృష్ణ, గుణమోని రాములు పాల్గొన్నారు.



కల్తీ ఎరువులను అమ్మితే కఠిన చర్యలు

- మండల వ్యవసాయ అధికారి సుజాత

నవతెలంగాణ-మోటకొండూర్

నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి సుజాత అన్నారు. ఆమె శుక్రవారం మోటకొండూర్ మండలంలో వానాకాలం సీజన్ గాను మోటకొండూర్, కాటపల్లి, మూతిరెడ్డిగూడెం గ్రామాలలో విత్తన మరియు ఎరువుల దుకాణాలలో తనిఖీ నిర్వహించి స్టాక్ మరియు బిల్ బుక్కులను తనిఖీ చేసి మాట్లాడారు. హెచ్‌టీ లేదా లూస్ పత్తి విత్తనాలు అమ్మినచో వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. మరియు రైతులకు పూర్తి స్థాయిలో విత్తన విక్రయ బిల్లులను విత్తన డీలర్లు అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు. రైతు సోదరులు లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి పంట కాలం పూర్తి అయ్యేవరకు బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు నల్లమాస రాజు, మధు, మరియు ప్రశాంత్ ఉన్నారు.



మృతుని కుటుంబానికి సాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన బొల్లం రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబానికి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్ధులు యాబై కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల కృష్ణ, చింతలకోటయ్య దాసు, గుర్రం శ్రవణ్, గజ్జల రాజు, సిరి పంగ మహేష్, లక్ష్మీనారాయణ, నాగరాజు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పీజీ సీటు సాధించిన సౌమ్య

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని నమిల గ్రామానికి చెందిన ధర్మ సౌమ్య ఎంబీబీఎస్ పీజీ ప్రవేశ పరీక్షలో 266 ర్యాంక్ సాధించి ఉచిత సీటును దక్కించుకుంది. నమిల గ్రామానికి చెందిన మాజీ పట్వారి ధర్మ గోపాల్ రెడ్డి సుకన్యల కూతురు అయిన ధర్మ సౌమ్య ఎంబిబిఎస్‌లో అత్యుత్తమైన ర్యాంకు సాధించి రిమ్స్‌లో ఉచిత సీటును సాధించింది. పీజీ ప్రవేశ పరీక్షలో 266వ ర్యాంకు సాధించి కాకతీయ మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటును దక్కించుకుంది. ఓసి సామాజిక వర్గానికి చెందినప్పటికీ, గ్రామీణ ప్రాంతానికి చెంది రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సౌమ్యకు ప్రభుత్వ సీటు వరించింది. సరస్వతి కటాక్షం ఉన్న చదువుల తల్లి సౌమ్యను పలువురు అభినందించి ప్రశంసిస్తున్నారు. పీజీలో గైనకాలజిస్ట్ కోర్సును చదువుతున్నట్లు పేదల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలను అందించనున్నట్లు తెలిపారు.

ఐకెపీల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి, బొందుగుల, కుర్రారం, నేమిల, వెంకటాపురం, బేగంపేట చల్లూరు, పాముకుంట, సింగారం తదితర గ్రామాలలో ఐకేపీ సెంటర్లలో గత రెండు నెలలుగా పేరుకపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ రాజపేట మండల అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అతని వెంట ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, రాష్ట్ర రజక సంఘం నాయకులు సట్టు తిరుమలేశ, ఎర్ర గోగులజస్వంత్ ,సత్యనారాయణ, గజ్జల రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జూన్ 9వ తేదీన జరిగే గ్రూప్- పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్రతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న భువనగిరి పట్టణంలోని తొమ్మిది పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, మొత్తం 3349 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలియచేస్తూ ఇందుకోసం ఇద్దరు రూట్ ఆఫీసర్లను, ప్రతి సెంటర్ కు ఒక అబ్జర్వర్ ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం స్క్రైబ్ లను నియమించాలని తెలిపారు. పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేకంగా బస్సులు నడపాలని, తొమ్మిది పరీక్షా కేంద్రాలలో మందులతో మెడికల్ క్యాంపులు, అంబులెన్సు ఏర్పాటు చేయాలని, పరీక్ష రోజున ఎలాంటి అంతరాయం లేకుండా పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సరఫరా ఉండాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలలో పరిశుభ్రంగా పారిశుద్య చర్యలు పూర్తి చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అభ్యర్థులను పరీక్ష రోజు ఉదయం 9.00 గంటల నుండే అనుమతించడం జరుగుతుందని, ఉదయం 10.00 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుందని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరని, అభ్యర్థులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. పరీక్షా సమయం 10-30 నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఉంటుందని తెలిపారు. వెంట హాల్ టికెట్ తో పాటు ఐడి ప్రూఫ్‌గా ఫోటోతో కూడిన ఐడి కార్డు తెచ్చుకోవాలని సూచిస్తూ అభ్యర్థులు పరీక్ష రోజుకు రెండు మూడు రోజుల ముందే తమ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకోవాలని, తద్వారా నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవచ్చునని సూచించారు. ఈ సమావేశానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కే గంగాధర్, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి, జిల్లాకు సంబంధించి గ్రూప్-1 పరీక్ష నిర్వహణ రీజనల్ కోఆర్డినేటరు డాక్టర్ హలావత్ బాలజీ, రాచకొండ ఎసిపి టి కరుణాకర్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావు, తహశిలుదారు అంజిరెడ్డి, ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి రమణి, జిల్లా పౌర సంబంధాల అధికారి పి వెంకటేశ్వరరావు, విద్యుత్, రవాణ, ఆర్టిసి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



లైసెన్స్డ్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

- రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు
- ఆలేరు ఏడీఏ బి వెంకటేశ్వర్ రావు



నవతెలంగాణ-గుండాల

రైతులు లైసెన్సు కలిగిన డీలర్‌ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని ఆలేరు ఏడీఏ బీ వెంకటేశ్వర్ రావు సూచించారు. శుక్రవారం ఆయన మండల వ్యవసాయ అధికారిణి లావణ్యతో కలసి ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు లైసెన్సు కలిగిన డీలర్‌ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, చేసిన రసీదుని తప్పని సరిగా తీసుకోవాలని, ఆ రసీదు పంట కోతలు పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలి సూచించారు. విడిగా తక్కువ ధరకు వచ్చే నకిలీ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేసేప్పుడు విత్తనాల సంచి వెనకాల ప్యాకింగ్ చేసిన తేది మరియు చెల్లుబాటు కాలం కూడా సరిచూసుకోవాలని అన్నారు. ప్రస్తుతం కొన్ని లైసెన్సు కలిగిన షాపుల వద్ద విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మిగతా షాపులలో కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదేవిధంగా రెండు రోజులలో రాయితీపై జీలుగు విత్తనాలు పీఏసీఎస్‌లో అందుబాటులోకి వస్తాయని, జీలుగు విత్తనాల 30 కేజీల సంచి ధర రూ.2,790లు ఉండగా ప్రభుత్వ సబ్సిడీ రూ.1,674 లు పోగా రైతులకు రూ.1116లకు లభిస్తాయని, ఈ సంచి రెండున్నర ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. రైతులు తమ భూసారం పెంచుకోవడానికి పచ్చి రొట్ట ఎరువులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. దీని వలన నేలకు నీటి పోషకాలను నిలుపుకునే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని, నేల గుల్లబారి గాలి ప్రసారం పెరగడంతో పాటు మురుగు నీటి వ్యవస్థ మెరుగు పడుతుందని అన్నారు.

కల్తీ మద్యం ఘటనపై విచారణ జరిపిస్తాం

- ఎక్సైజ్ సీఐ దీపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మద్యం తాగి వ్యక్తి మరణించిన సంఘటన పట్ల చాంపిల్స్ సేకరించి విచారణ జరిపించనున్నట్లు ఆలేరు ఎక్సైజ్ సూపర్డెంట్ టి దీపిక తెలిపారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కల్తీ మహత్యం తాగి మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఫిర్యాదు అందజేశారన్నారు. ఏదైతే బ్రాండ్ తాగారో మద్యం షాపు దాని సంబంధించి శాంపిల్స్ తీసుకున్నామన్నారు. తమ తరపున ఒక టెస్ట్ చేశామన్నారు. మద్యం బాటిల్ తీసుకువెళ్ళింది మృతుడు తండ్రని తెలుస్తుంది అన్నారు. కొడుకు లకాకుల కృష్ణ చనిపోయాడన్నారు. ఒక బ్యాచ్‌లో 24 బాటిల్స్ వస్తాయని, రకరకాల వ్యక్తులు తీసుకువెళ్లి ఉంటారని, మద్యం కల్తీ అయితే అందరికీ ఎఫెక్ట్ అవుతుందని, వారిద్దరికీ కాదని పేర్కొన్నారు. మృతుడు తండ్రి బెల్ట్‌షాప్‌లో మద్యం కొనుగోలు చేశాడని, మూడు నుండి నాలుగు బెల్టు షాపుల వద్ద నుండి మద్యం కొనుగోలు చేసేవాడని తేలింది అన్నారు. సుజాత, రేణుక, మరొకటి కంది గడ్డ తండా వద్ద సంబంధిత బెల్టు షాపులపై దాడులు చేసి, 2 కేసులు నమోదు చేశామన్నారు. పిటిషన్ దారులు మద్యం సేవించాక శ్వాస పీల్చుకోవడం కష్టమైందని, గొంతు మంట మండిందని తనతో కలిసి చెప్పారన్నారు. తాము చేసేది చేస్తామని పోలీస్ పంచనామా జరుగుతుందన్నారు. కుటుంబ సభ్యులు చెప్పేది నిర్ధారణ జరగాలంటే పీఎంఏ రిపోర్టు రావాలని పేర్కొన్నారు. సంబంధిత వైన్ షాపులో తనిఖీలు చేశామన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బెల్టు షాపులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఎక్సైజ్ పోలీసులు బెల్టు షాపులను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ, ఆలేరు మండల, పట్టణ, పరిసర ప్రాంతాలలో విచ్చలవిడిగా బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఎక్సైజ్ పోలీసుల పాత్ర లేనిదే బెల్ట్ షాపులు కొనసాగతాయా అని స్థానికులు చర్చించుకుంటున్నారు.



తడిసిన ధాన్యం.. నష్టపోతున్న రైతులు

- ప్రకృతి వైపరీత్యం, ప్రభుత్వ నిర్లక్ష్యంలో తీవ్రంగా నష్టపోతున్న రైతన్న

పతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలో గురువారం రాత్రి అకస్మికంగా కురిసిన వర్షంతో జిల్లా వ్యాప్తంగా ఐకేపీ సెంటర్ల వద్ద ఉన్న ధాన్యం 40 శాతం మేరకు తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం కొట్టుకపోయింది. అకాల వర్షం ఒక కారణమైతే.. ప్రభుత్వము పది రోజులుగా ఐకెపి సెంటర్ నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం మరో కారణం. రెండు రోజులుగా వివిధ ప్రాంతాల్లో సీపీఐ(ఎం), ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సమావేశాలకు పరిమితమైంది. కానీ సమస్యలు పరిష్కరించలేదు.

జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు..

గురువారం కురిసిన వర్షంతో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలలో ఐకెపి సెంటర్ల వద్ద తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఆయా మండల తహసిల్దార్‌కు వినతి పత్రాలు అందజేశారు. వెంటనే కొనుగోలు చేయాలని నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

సుమారు 20 రోజుల నుండి ఐకేపీ కేంద్రాలనుండి కొనుగోలు చేయడం లేదని, నామమాత్రంగా కొనుగోలు చేసినా దానిని వెనువెంటనే గోదాంలకు తరలించకపోవడంతో ఈ సమస్య జఠిలమైనదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎగుమతి చేయడంతో పాటు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

- ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గిరిజన అభ్యర్థుల నుంచి నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం కోసం అర్హుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మాస్టర్స్, పిహెచ్‌డి, రీసెర్చ్ ప్రోగ్రాం కోసం విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఓఎస్ స్కాలర్షిప్ అందిస్తుందనీ, ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 31 తేదీలోపు వెబ్సైట్ https://overseas.tribal.gov.in లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిరుపేద కుటుంబానికి సాయం

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గుడ్డేటి ఎలెందర్ కుమారుడు గుడ్డేటి దీక్షిత్(6) ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మోటకొండూరు మండల అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి పరామర్శించి వారికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు యాబై కేజీల బియ్యం బస్తాను అందజేశారు. నిరుపేద కుటుంబనికి తనవంతు సహాయంతో పాటు కాంగ్రెస్ పార్టీ తరపున ఏల్లావెలాల అండగా ఉన్నట్టమని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొడిగే భిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పంజల పెంటయ్య, భువనగిరి జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల మల్లారెడ్డి, నర్సిరెడ్డి, భిక్షపతి, వనమ శ్రీధర్, పంగ్గారెక్క చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి'

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సీత సుధాకర్ అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నియంత పాలనను గద్దె దించేవరకు జైళ్ల కు అక్రమ కేసులకు భయపడకుండా ప్రజల పక్షాన వుండి కొట్లడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని పేర్కొన్నారు. నిరుద్యోగుల పట్ల ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్నను చట్ట సభకు పంపియాల్సిన బాధ్యత పట్టభద్రులది అని కోరారు. రేపటి నుండి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి ఓటర్ దగ్గరకు వెళ్ళి తీన్మార్ మల్లన్న గెలుపు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జయసూర్య నవీన్ గోలి నందు కస్తూరి భాస్కర్ పాల్గొన్నారు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్

నవతెలంగాణ -భువనగిరి రూరల్

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ భువనగిరి చుట్టూ ఉన్న గ్రామాలైనటువంటి నాగిరెడ్డిపల్లి, నందనం, బోల్లేపల్లి, బస్వాపూర్ ఇలా పలు మార్కెట్లో పోసిన ధాన్యం కొనకపోవడం అధికారుల నిర్లక్ష్యం, మిల్లర్లు తీసుకోకపోవడం మిల్లర్ బ్రోకర్ల దోపిడీతో ధాన్యం కొనుగోలు లేట్ అవ్వడం మార్కెట్‌కు ధాన్యం వచ్చి నెలలు గడుస్తున్నా కొనకపోవడం వర్షాలు పడడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా కటింగులు లేకుండా వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భార్గవ్ రెడ్డి, రాజు, సంఘ పాక సాయి, కార్తీక్ రెడ్డి, అనిల్ గౌడ్, రాజమణి, అలివేలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నవతెలంగాణ -చిట్యాల టౌన్

మండలంలోనివేలిమినేడు గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు.ఎస్ఐ లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సురేంద్ర కుమార్(23) ప్రమోద్ కుమార్(20), పంకజ్ చౌటుప్పల్ పరిధిలోని ఓ రసాయన పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం వేలిమినేడు గ్రామం నుండి ముగ్గురు బైక్ పై తాము పనిచేసే రసాయన పరిశ్రమ వద్దకు జాతీయ రహదారి మీదుగా వెళుతుండగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని సురుకంటి గూడెం గ్రామ క్రాసింగ్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నిలిపి ఉన్న డీసీఎం వాహనాన్ని వెనుక నుండి వీరు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైకు ను నడుపుతున్న సురేంద్ర కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన ప్రమోద్ కుమార్ , పంకజ్ లను హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రమోద్ కుమార్ మృతి చెందాడు. మృతి చెందిన ఇరువురి మృతదేహాలకు నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కనకదుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవం తేదీ ఖరారు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో కనకదుర్గాదేవి ఆలయ 9వ వార్షికోత్సవం నిర్వహించేందుకు శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న పంతులు, ఆలయ కమిటీ సభ్యులు పట్టణంలోని పలు కుల సంఘాల సమక్షంలో తేదీని ఖరారు చేశారు. జూన్ 15వ తేదీ శనివారం అమ్మవారి కలశ స్థాపన, 16వ తేదీ ఆదివారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం, ఏడవ తేదీన సోమవారం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుట, 18వ తేదీ భక్తులు బంధుమిత్రులతో కలిసి వనభోజనాలు ఏర్పాటుకు నిర్ణయించినట్లు ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్ తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, కులసంఘాల నాయకులు పోరెడ్డి శ్రీనివాస్, ఎలగల అంజయ్య, సందుల సురేష్ , బెతి రాములు, నీలం వెంకటస్వామి, కమిటీకారి అశోక్, శనిగరం శ్రీనివాస్, పత్తి వెంకటేష్, కుతాటి అంజన్ కుమార్, చీమ్మి ఆనంద్, మొరిగాడి బాలరాజు, సీసా నరసింహులు, సరపు సంతోష్, ఉప్పలయ్య, యాదగిరి, నరసింహులు, శివ భక్తులధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

- రైతులకు ఇబ్బందుల్లేకుండా అధికారులు సేకరణ
- నల్లగొండ జిల్లాలో 240 కేంద్రాల ద్వారా 1.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.115 కోట్లు జమ



నవతెలంగాణ-నల్లగొండటౌన్

యాసంగి ధాన్యం కొనుగోళ్లు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా సాగుతున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేసినా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిగింజా తీసుకునేందుకు ముందుకు వచ్చి కేంద్రాలను ఏర్పాటు చేసింది. కేంద్రాలకు భారీగా ధాన్యం వస్తుండడంతో ఎక్కడా అవాంతరాలు లేకుండా అధికారులు సేకరణను పూర్తి చేస్తున్నారు. ఐకేపీ, పీఏసీఎస్, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో 240 కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు 1.57 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తయిన రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు. 1.57లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విలువ రూ.309.25 కోట్లు కాగా రూ.115.65 కోట్లు రైతుల ఖాతాల్లోకి చేరాయి.

జిల్లా వ్యాప్తంగా యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్, మార్కెటింగ్ శాఖలకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఐకేపీ 127, పీఏసీఎస్ 106, మార్కెటింగ్ శాఖ 7 కేంద్రాల చొప్పున మొత్తంగా 240 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఐకేపీ కేంద్రాల్లో ఇప్పటి వరకు 64,498 మెట్రిక్ టన్నులు, పీఏసీఎస్ 82,464, మార్కెటింగ్ ద్వారా 10,584 మెట్రిక్ టన్నులు మొత్తంగా 1,56,645 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. వర్షాలతో తడవకుండా ఉండేందుకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడే రవాణా చేస్తూ ఇప్పటికి 1.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేర్చారు. గన్నీ బ్యాగుల విషయంలో సమస్య రాకుండా 53. 61 లక్షల బస్తాలు ఆయా కేంద్రాలకు తరలించారు. క్వింటాకు రూ.1,860 చొప్పున మొత్తంగా ఇప్పటి వరకు 23,778 మంది రైతుల నుంచి రూ.309.25 కోట్ల విలువైన ధాన్యం సేకరించిన అధికారులు రూ. 115.65 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు.

రెండు రోజుల్లోనే రైతుల డబ్బులు జమ....

కొనుగోలు కేంద్రాల్లో 17 శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని సంబంధిత ఏఈఓ పరిశీలించిన తర్వాత నిర్వాహకులు కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు, రైతు పేరుతో సహా ట్యాబ్‌లో ఎంట్రీ చేయాల్సి ఉంది. ఈ ట్యాబ్ ఎంట్రీ పూర్తి అయిన రెండు మూడు రోజుల్లోనే డబ్బులు రైతు ఖాతాలో జమ అయ్యేలా సివిల్ సప్లయ్ శాఖ చర్యలు చేడుతుంది. ఇప్పటి వరకు రూ.309.25 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయగా క్షేత్రస్థాయిలో రూ.115.65 కో ట్లకు సంబంధించిన బిల్లులు ఆ శాఖకు అందాయి. అందులో ఇప్పటిదాకా రూ. 193.6 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. మరో రూ.20 కోట్ల బిల్లులు రానుండగా అవి రెండు రోజుల్లో రైతుల ఖాతాలకు చేరనున్నాయి.

యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు

ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేయకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టి ఆయా శాఖల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు పౌర సరఫరాలు, సివిల్ సప్లయ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, రెవెన్యూ, పోలీస్, రవా ణా, తూనికలు-కొలతల శాఖలకు సంబంధించిన యంత్రాంగం, సిబ్బంది మొత్తంగా సుమారు 15 వేల మంది ఈ ప్రక్రియలో భాగస్వాములై యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేపడుతున్నారు.

ధాన్యం తడవకుండా చర్యలు చేపడుతున్నాం

వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, నల్లగొండ

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడే మిల్లులకు రవాణా చేసి దిగుమతి చేస్తున్నాం. ప్రస్తుతం వర్షాలు వస్తున్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా చర్యలు చేపడుతున్నాం. ప్రతి కేంద్రంలో సీరియల్ నెంబర్ల వారిగా తేమ శాతాన్ని బట్టి ఎప్పటికప్పుడే కాంటా వేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపడుతున్నాం. ఈ సీజన్‌లో రైతు పండించిన ప్రతి గింజ కొనేవరకు కొనుగోలు కేంద్రాలు తెరిచే ఉంటాయి. రైతులు సన్న ఒడ్లను మిల్లుల్లో నష్టానికి అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలి

రెండు, మూడు, రోజులోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

నాగేశ్వర్‌రావు, సివిల్ సప్లయ్ అధికారి, నల్లగొండ

రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ట్యాబ్ ఎంట్రీ చేసిన రెండు, మూడ్రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం. నిర్వాహకులు సైతం ట్యాబ్ ఎంట్రీ ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలి. రైతులు ధాన్యం మార్కెట్‌కు తీసుకువెళ్లేప్పుడు సంబంధిత ధ్రువపత్రాలు తప్పనిసరిగా తీసుకువెళ్లాలి. జిల్లాలో ఇప్పటి వరకు రూ.309 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు జరిగింది. అందులో రూ.193 కోట్లకు సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలు పూర్తి అయి తమ వద్దకు బిల్లులు రాగా అందులో రూ.115 కోట్లు చెల్లించాం. డబ్బుల చెల్లింపు విషయంలో ఆలస్యం జరగకుండా చర్యలు చేపడుతున్నాం.

పాఠశాలలు ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నింటిని పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో పనులు చేపట్టడం వల్ల పాఠశాలలో ఎంతో పురోగతి కనిపిస్తున్నదని, అన్ని జిల్లాలలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫామ్ పంపిణీ పై మాట్లాడుతూ 17 జిల్లాలకు బట్టలు పంపించడం జరిగిందని, తక్కిన జిల్లాలకు ఈ నెల 20 లోగా అందజేస్తామని, అన్ని జిల్లాలలో పాఠశాలల ప్రారంభం నాటికి కనీసం ఒక జత డ్రెస్ అయినా కుట్టించి విద్యార్థులకు ఇవ్వాలని చెప్పారు. ధరణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నింటిని ఈ నెలాఖరు నాటికి పరిష్కరించాలని, అలాగే ప్రజావాణి పిటిషన్లు సైతం పరిష్కరించాలన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు లో భాగంగా మిగిలిపోయిన ధాన్యం సేకరణను వెంటనే పూర్తి చేయాలని అలాగే ధాన్యాన్ని సైతం త్వరగా లిఫ్ట్ చేసేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఈఓ భిక్షపతి,డిఆర్డిఓ నాగిరెడ్డి, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ నాగేశ్వర్ రావు, డిసిఓ కరుణాకర్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పించాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయన మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, మండల విద్యా అధికారులు, ఏపీఎంలు, మెప్మా అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో తాగు నీటి పనులపై సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డు, మేజర్ మైనర్ మరమ్మత్తులకు చేపట్టవలసిన పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. పాఠశాలల్లో పనులు చేపట్టకముందు, చేపట్టిన తర్వాత ఫోటోలను తీయాలని తెలిపారు. ఎంపిడిఓలు, ఎంఇఓలు, ఏపిఎంలు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో గ్రామ స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల తోడ్పాటుతో పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అన్ని వసతులతో రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలుకాలని సూచించారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా కార్యాచరణ ఉండాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామ స్థాయి, అర్బన్ స్థాయిలో రోజు వారి పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి నెలా 1, 11, 21 తేదీలలో ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, ఎస్‌డిఎఫ్ నిధులు, డిపార్టుమెంట్ నిధులు, గ్రామ పంచాయతీ నిధులను వినియోగించాలని ఆదేశించారు. అవసరమైన చోట తాగునీటి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని, ట్యాంకర్లను, ప్రయివేటు బోర్లను వినియోగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఎ కృష్ణన్, జిల్లా విద్యా శాఖ అధికారి కే నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.

'13 ఎంపీ స్థానాల్లో గెలుపు ఖాయం'

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

ఈనెల 13వ తేదీన జరిగినటువంటి పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పక్కా 13 ఎంపీ స్థానాలు గెలుపుతో పాటు మరో రెండు స్థానాలు కూడా గెలుపు ఖాయమని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నవతెలంగాణ తో వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, బి ఆర్ఎస్ పార్టీల మాయ మాటలు ప్రజలు ఎవరు నమ్మడం లేదని రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టే పార్టీ అని అన్నారు. రేపు కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు.

25 నుండి జూన్ 3 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- పరీక్షలు సజావుగా నిర్వహించాలి
- జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఈనెల 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి సూచించారు.శుక్రవారం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డీఆర్ఓ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను, గట్టి పోలీస్ బందోబస్తు తో పాటు, 144 సెక్షన్ ను విధించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జవాబు పత్రాలను డీఆర్‌సీ కేంద్రానికి పంపించడంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా ఏఎన్ఎం లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, అలాగే ఓఆర్ఎస్ పాకెట్లను సైతం సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఉదయం 8 గంటల నుండి అన్ని పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా తగినన్ని బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను, పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ తో పాటు, జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను,అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలోజిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆర్ దశ్రు, అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ సుధీర్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రఫీ అహ్మద్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ శంకర్ నాయక్, డిప్యూటీ ఆర్ఎం మాధవి పాల్గొన్నారు.

ఎన్నికల రివ్యూ సమావేశానికి హాజరైన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల రివ్యూ సమావేశం హైదరాబాదులోని గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి అధ్యక్షతన నిర్వహించగా.. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి హాజరై సమా వేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు నాయకులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పోటీగా ఎక్కడాలేరన్నారు. ఎంపీగా చామల కిరణ్ కుమార్ కోసం గెలుపు కోరుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేశారని, ఇప్పుడు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించటం కోసం పనిచేసి భారీ మెజార్టీ గెలిపించుకోవాలన్నారు. ఎంపీ చామలతో ఎమ్మెల్సీ తీన్మార్ మలన్న ఆధ్వర్యంలో మరిన్ని నిధులు తీసుకుని వచ్చి ఆలేరును అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- బీఆర్ఎస్ మండలం కోశాధికారి తోటకూరి పరమేష్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ భువనగిరి మండలం కోశాధికారి తోటకూరి పరమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేసే పని తప్పితే ఇంకోటి లేదన్నారు. రైతులకు మొన్నటి వరకు రూ.500 బోనస్ వేస్తానని ఎలక్షన్ అయిపోయిన తర్వాత సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనీ చెప్పటం కరెక్ట్ కాదన్నారు. ఇప్పటి వరకు ఇంకా మార్కెట్ యార్డులో వడ్లు అలాగే ఉన్నాయన్నారు. నిన్న పడిన అకాల వర్షానికి వడ్లు మొత్తం తడిసి రైతన్నలకు బాధ మాత్రమే మిగిలిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ -మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణా కాలనీలో గల కేవీఆర్ ఐఐటి అకాడమీలో పట్టణంలోనే వివిధ పాఠశాలలకు చెందిన వందమంది విద్యార్థులకు శుక్రవారం కేవీఆర్ కరస్పాండెంట్ కాతోజు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఐఐటి గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా 10 మంది విద్యార్థులు లాస్య శ్రీ, సాత్విక్, హర్షవర్ధన్, హన్మంతు, వైష్ణవి, అఖిల్, రోహన్, శారు తదితరులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం అకాడమీలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని ఐఐటి గ్రాండ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇస్తున్న కెవిఆర్ అకాడమీ యాజమాన్యాన్ని సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్, కెవిఆర్ అడ్మిన్ మేనేజింగ్ డైరెక్టర్ శివ, అకాడమీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆసుపత్రుల్లో ... సిజేరియన్లు తగ్గించాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రయివేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్లు తగ్గించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద, శిల్పినిలు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని సిద్ధార్థ, ప్రశాంత్, ప్రియాంక ప్రయివేట్ ఆసుపత్రులను వారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. రికార్డులు, ల్యాబ్‌లు పరిశీలించారు. అర్హులైన సిబ్బంది ఉన్నారా అని ఆరాతీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ప్రయివేట్ ఆసుపత్రిలో కత్తెర కాన్పులు తగ్గించాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, లేకుంటే ఆయా ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సరైన కారణాలు పొందుపర్చకుండా సిజేరియన్లు చేసిన ఆసుపత్రుల అనుమతులను రద్దుచేస్తామని హెచ్చరించారు. వారివెంట ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కల్యాణ్, డాక్టర్ కాటంరాజు, డెమో మధుసూదన్‌రెడ్డి, సీహెచ్ఓలు చంద్రశేఖర్, నాగేశ్, హెచ్ఈలు శ్రీనివాస్‌రెడ్డి, ఇస్తారి ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-వలిగొండ

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రైతులు మార్కెట్లో ధాన్యం పోసి నెలలు గడుస్తున్న లారీల కొరత గన్ని బ్యాగుల కొరత వల్ల కొనుగోళ్ల సక్రమంగా జరగకపోవడం,అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి లారీల కొరత గన్ని బ్యాగుల కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా మూసీ పరివాహక ప్రాంతంలో రైతులు పండించిన ధాన్యానికి 'ఏ గ్రేడ్' కిందనే కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసే పరిస్థితులు నెలకొన్నాయని వెంటనే టార్పాలిన్ కవర్లను మార్కెట్లలో రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, మండల నాయకులు కందగట్ల సాయి రెడ్డి, వేముల లక్ష్మయ్య నాగరాజులు పాల్గొన్నారు.

దళిత బాలిక ఆత్మహత్య

- యశ్వంత్ కారణమని పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-మిర్యాలగూడ

అనుమానాస్పద స్థితిలో దళితబాలిక, నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు,స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన దాసరి చంద్రశేఖర్, వెంకటమ్మ దంపతులకు చెందిన 17ఏండ్ల వయసు గల దళిత బాలిక నల్గొండలోని ఓ కళాశాలలో నర్సింగ్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. బాలిక తండ్రి చంద్రశేఖర్ కొద్ది నెలల క్రితం మృతిచెందగా తల్లి వెంకటమ్మ తన కుమార్తెతో కలిసి పుట్టింటి గ్రామమైన ఉట్లపల్లిలో తల్లి వద్ద ఉంటూ కుమార్తెను చదివించుకుంటుంది. వేసవి సెలవులు కావడంతో బాలిక ఇంటి వద్ద ఉంటుంది. మిర్యాలగూడ మండలంలోని తక్కెలపాడు గ్రామానికి చెందిన దేశబోయిన యశ్వంత్‌తో కొంతకాలంగా పరిచయం ఏర్పడంతో సన్నిహితంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరు తరచూ ఫోన్లో మాట్లాడుకునేవారు. అయితే మూడు రోజుల నుంచి ఇద్దరి మధ్య ఫోన్లో గొడవ జరగడంతో బాలిక యశ్వంత్ ఫోన్ నెంబర్ ను బ్లాక్ లిస్టులో పెట్టింది. శుక్రవారం యశ్వంత్ ఊట్లపల్లి గ్రామంలోని ఆ బాలిక ఇంటికి వచ్చి నిలదీసి ఆమె ఫోన్ ను లాక్కొని వెళ్లాడు. దీంతో మనస్థాపం చెందిన బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకుంది. దీన్ని గమనించిన స్థానికులు తల్లికి సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలిక మృతి చెందిందని వైద్యులు తెలిపారు. తల్లి వెంకటమ్మ ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆ బాలిక మృతదేహాన్ని డీఎస్పీ రాజశేఖర్ రాజు పరిశీలించి సంఘటనకు దారితీసిన కారణాలపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తన కుమార్తె మృతికి తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన యశ్వంత్ ప్రవర్తనే కారణమని ఆరోపిస్తూ డీఎస్పీ ఎదుట తల్లి విలపించింది. బాలిక తల్లి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని డీఎస్పీ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికైతనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని జంకుతండాలో ఆయనతాగునీటి బోరును ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో గ్రామస్థులదాహార్తిని తీర్చేందుకుగాను అన్ని చర్యలు తీసుకుంటున్నామనిఅందులో భాగంగానే గ్రామంలో తాగునీటి బోరును ప్రారంభించడంజరిగిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికితీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో చోరీ



- ఉపయోగంలో లేని బ్యాటరీ ఎత్తుకెళ్లిన దుండగులు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారంరాత్రి దొంగలు కార్యాలయంలోని వెనుక గేట్ తాళం ధ్వంసం చేసి ఉపయోగంలో లేని బ్యాటరీని దుండగులు ఎత్తుకెళ్లారని తహసీల్దార్ బండ కవిత తెలిపారు. శుక్రవారం ఉదయం కార్యాలయం అటెండర్ రోజు వారిగా డ్యూటీకి వచ్చి చూసే సరికి కార్యాలయం వెనక గేట్ తాళం ధ్వంసమై ఉండడాన్ని చూసి దొంగతనం జరిగి ఉండొచ్చని భావించి వెంటనే అధికారులకు సమాచారం అందించాడు.దీంతో కార్యాలయానికి వచ్చిన అధికారులు పరిశీలించి రికార్డులు, ఇతర సామగ్రి, మరేచి చోరీకి గురికాలేదని, వరండాలోని జనరేటర్ పక్కన ఉపయోగంలో లేని బ్యాటరీ మాత్రమే చోరికి గురైందని తెలిపారు.కేసు నమోదు కాలేదు.

చామల కిరణ్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని మైనార్టీ సెల్ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎండి బాబా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు.

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక, రాఘవపురంతో పాటు పలు గ్రామాలలో, ఆలేరు పట్టణంలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. గాలులు అధికంగా వీయడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. గత రెండు నెలల నుండి ఎండలు మండుతూ ఉక్కపోతతో విలవిలలాడిన ప్రజలు, ఒకసారిగా వాతావరణం చాలా చల్లపడడంతో ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం నాలుగున్నర గంటల నుండి ఈదురు గాలులు వీచడం ప్రారంభమయ్యాయి. దాదాపు గంటపాటు వర్షం కురిసింది. వర్షం కురుస్తుండడంతో జాతీయ రహదారిపై పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. మండలంలోని పలు గ్రామాలలో మామిడి తోటలలో ఈదురుగాలు భారీగా వియడంతో మామిడి కాయలు రాలిపడ్డాయి.

నేనున్నా.. నీకు తోడుగా..

నవతెలంగాణ-బొమ్మలరామారం



కష్టాల్లో పాలుపంచుకునేవారే నిజమైన సన్నిహితులు.. దీనికి ఈ ఫోటో నిదర్శనం.. బొమ్మలరామారం మండలం రామలింగపల్లి గ్రామం నుండి తూముకుంట వెళ్లే దారిలో మామిడి తోటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో సైకిల్‌లో సమస్య తలెత్తడంతో మరొకరు తన సైకిల్‌కు దానిని తాడుతో కట్టి తీసుకెళ్తున్నారు. శుక్రవారం ఈ దృశ్యం నవతెలంగాణ కెమెరాకు చిక్కింది.

అమ్మ ఆదర్శపాఠశాలలో పనులను సత్వరమే పూర్తి చేయాలి

- **యూనిఫామ్స్, బుక్స్ ముందుగానే విద్యార్థులకు అందించాలి**
- **ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి**
- **ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి**
- **రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి**
- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు.శుక్రవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, ధాన్యం కొనుగోళ్లు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, బీఎస్.లతలతో కలిసి కలెక్టరేట్ ఎన్‌ఐసీ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 20 రోజుల్లోగా పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్లు ఈ పనులు పూర్తి చేయడం చాలా ప్రాధాన్యతగా తీసుకొని పనులు పూర్తి చేయించాలని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యుత్, తాగునీరు సరఫరా, రంగులు, మరుగుదొడ్లు వంటి పనులు పూర్తి చేయించాలని సూచించారు. పాఠశాలలన్ని మంచి ఆకర్షణీయమైన, ఆహ్లాదకరమైన వాతావరణం సంతరించుకోవాలన్నారు. పనులన్నీ నాణ్యతతో ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ త్వరగా అందించాలని పేర్కొన్నారు. ఈ మేరకు యూనిఫామ్ మెజర్మెంట్లు, స్టిచ్చింగ్ తొందరగా పూర్తి చేయించి విద్యార్థులకు అందించాలని సూచించారు.ఈ విషయంలో కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.టెక్స్ట్‌బుక్స్ పాఠశాలల ప్రారంభానికి ముందే 100 శాతం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. స్కూల్ యూనిఫార్మ్, టెక్స్ట్ బుక్స్ అందించే విషయంలో జాప్యం జరగవద్దని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ పూర్తి అయిన తర్వాత యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ధరణికి సంబంధించిన దరఖాస్తులను సైతం పరిష్కరించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగ కుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్లు జాప్యం చేయకుండా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని చెప్పారు. అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ అంశంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సీఎంఆర్ లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల 533 కు గాను 506 గ్రౌండ్ చేయడం జరిగిందని 165 పూర్తి చేశామని మిగిలిన పనులు జూన్ 5 వరకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.అన్ని పాఠశాలల్లో జూన్ మాసంలో బడులు ప్రారంభం నాటికి అన్ని పాఠశాలల్లో పిల్లలకు దుస్తులు , టెక్స్ట్, నోట్ పుస్తకాలు, అందించడం జరుగుతుందని వివరించారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు 230613.840 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని రూ. 507 కోట్లకు గాను ఇప్పటివరకు రూ.378 కోట్లు చెల్లించామన్నారు.మిగిలిన చెల్లింపులు ప్రాసెస్ లో ఉన్నాయని ధాన్యం 98 శాతం కొనుగోలు చేశామని తెలిపారు.తదుపరి జిల్లాలో ధరణికి సంబంధించిన అంశాలపై తెలిపారు.ఈ కాన్ఫరెన్స్‌లో డీఈఓ అశోక్, డీఎస్‌ఓ మోహన్‌రావు, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, డీఎంఓ నాగేశ్వరశర్మ, డీసీఓ పద్మ, డీఎం రాములు, ఏపీడీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

నవతెలంగాణ- భువనగిరి అర్బన్

ధాన్యం కొనుగోలును ప్రభుత్వం వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని బొమ్మాయిపల్లిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి పట్టణ పరిధిలో ఐకెపి, సొసైటీ ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో రెండు నెలలుగా ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనన్నారు. కేంద్రాలలో వడ్లను రాసులుగా పోసి దాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోని కాలం వెళ్లదీస్తున్న పరిస్థితి ఉన్నదనన్నారు. లారీల సమస్య కూడా రైతులను పట్టిపీడిస్తుందని తెలిపారు. అకాల వర్షానికి దాన్యపురంగు మారిందని అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలియజేశారు. ఒకవైపు కాలం కాక కరువుతో రైతులు బాధలు పడుతుంటే మరోవైపు ధాన్యం కొనుగోలు చేయక రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని తెలిపారు. రెండు నెలలు గడుస్తుంది అంటే రైతుల పైన ఆర్థిక భారం పెరుగుతుందనన్నారు. సంబంధిత అధికారులు ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, వరి ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేసి రైతుల కష్టాలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పర్వతం బాలకృష్ణ, బందేలా ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య చింతల శివ, బండి రవి వెంకటేష్, నర్సింహా పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగుల సమస్యల కోసం పోరాడే బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో ఓటరు లిస్ట్‌ను కార్యకర్తలకు అందజేసి మాట్లాడారు.ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని కోరారు. ఈనెల 19 న తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగే నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశానికి పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,తునికి సాయిలుగౌడ్,మట్టపల్లి వెంకట్,లకావత్ దశరథ,గోపగాని వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భారీ వర్షం

- **ఉష్ణోగ్రతలు తగ్గి సేద తీరిన సామాన్య జనం, రైతులకు ఊరట**
- **సగటున 25.2 మిల్లీమీటర్ల వర్షం**

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



నైరుతి రుతుపవనాల రాక చురుగ్గా ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన సమయంలోనే జిల్లాలో గురువారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల సామాన్యులు ఊరట చెందారు. వర్షం రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ఏక దాటిగా పడింది. భారీ వర్షానికి పల్లపు ప్రాంతాల్లో, పట్టణంతోపాటు పలు గ్రామాల్లో రోడ్లపై నీరు చేరింది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 807.2 మిల్లీమీటర్ల వర్షపాతం.. సగటున 25.2 శాతం వర్షం నమోదయింది.కాగా కనగల్ మండలం లో అత్యధికంగా 110.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అతి తక్కువగా మాడుగుల పల్లి లో 1.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కాగా వాతావరణ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మరో రెండు మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉంది. నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ దాదాపు పూర్తి అయిందని, మర్రిగూడ మండలం ఎర్రగడ్డపల్లిలో మాత్రమే సుమారు 1000 క్వింటాల ధాన్యం ఉందని, కొనుగోలు ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి అయిపోతుందని సంబంధిత అధికారులు తెలిపారు. వర్షం పడినప్పటికీ ధాన్యాన్ని టార్పారిన్ల తో కప్పి ఉంచామని ధాన్యం తడవలేదని, ఎలాంటి డ్యామేజ్ కాలేదని తెలిపారు.

నమోదైన వర్షం....

నిడమనూరు 3.8 మిల్లీమీటర్లు, తిప్పర్తి 37.5, మాడుగుల పల్లి 1.5, నాంపల్లి 64.8, మిర్యాలగూడ 6.0, కట్టంగూరు 13.5, గుర్రంపోడు 57.8, తిరుమలగిరి సాగర్ 5.0, హాలియా 10.3, నార్కెట్పల్లి 12.3, త్రిపురారం 5.3, నకిరేకల్ 26.8, చిట్యాల 61.2, అడవిదేవులపల్లి 15.0, చందంపేట 8.3, వేములపల్లి 5.0, పెద్ద ఆడిశర్ల పల్లి 42.3, మునుగోడు 26.0, దామరచర్ల 5.3, కొండమల్లేపల్లి 35.5, దేవరకొండ 31.0, చండూరు 30.3, శాలిగౌరారం 24.3, నల్లగొండ 56.3, కేతేపల్లి 89.3, కనగల్ 110.5, చింతపల్లి 49.3, మర్రిగూడెం 9.2, గట్టుపల్ 7.5, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంధమల్ల అశోక్ అధ్యక్షతన తేది 17న శుక్రవారం జరగాల్సిన సమావేశం వాయిదా పడినట్టు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి, ఎం సత్య అంజనేయ ప్రసాద్, మండల కేంద్రంలో విలేకరులకు తెలియజేశారు. వ్యవసాయ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, గ్రామీణ నీటి పంపిణీ విభాగం, పశు సంవర్ధక, ప్రాథమిక విద్యా, రెవిన్యూ పౌరసరపరాల అంశం గురించి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి గురించి, ఇందిరా క్రాంతి పథకం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, నీటి పారుదల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, రోడ్లు భవనాల శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, హార్టికల్చర్ ఉద్యానవన శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, అటవీ శాఖ అధికారులతో, మండలంలో పేరుకుపోయిన ఇతర సమస్యలపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు చెప్పారు. మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడినప్పటికీ, వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ఉన్నతాధికారుల సమావేశానికి తరలి వెళ్లారు.

మోగనున్న పంచాయతీ ఎన్నికల నగారా

- **జూన్ మొదటి వారంలో వార్డుల విభజన**
- **రెండవ వారంలో రిజర్వేషన్ ప్రక్రియ**
- **మూడవవారంలో సర్పంచులకు రిజర్వేషన్ ప్రక్రియ**

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆగస్టు 10 లోపల రాష్ట్రంలో మొత్తం 12,814 గ్రామపంచాయతీలు, 88,682 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు జూన్ మొదటి వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ఆగస్టు 10 లోపల రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. జూలై మొదటి వారంలో షెడ్యూల్ విడుదల చేసి జూలై నెల ఆఖరి నాటికి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రచారం జరుగుతుంది.

షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 2 లోపు ఎన్నికలు నిర్వహణ ప్రక్రియ ప్రారంభించి ఆగస్టు 10లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఉదయం 6 గంటల నుంచి పోలింగ్‌ను ప్రారంభించి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ముగించనున్నట్లు తెలుస్తోంది. అదేరోజు మధ్యాహ్నం 2గంటల తరువాత పోలైన ఓట్లను లెక్కించి ఫలితాలను వెలువర్చనున్నట్లు తెలుస్తుంది. వీలైతే అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలకు ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రిజర్వేషన్లే కొనసాగుతాయా ? నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లను మార్చు ఉందా ? అని గ్రామీణ ప్రాంతాల్లో ఆయా పార్టీల నేతలు పదవులు ఆశిస్తున్న వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గతంలో సర్పంచ్ పదవులను అనుభవించిన తాజా మాజీ సర్పంచులు తిరిగి పదవులు ఆశిస్తున్న వారు అనేక మంది బీఆర్ఎస్‌లో ఉంటే తాము గెలవ లేమని భావిస్తూ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ లోకి వలసలు వెళుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయితే ఇంకా అనేకమంది పద వులు ఆశించే వారు కాంగ్రెస్‌లోకి మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లా పరిధిలో గ్రామపంచాయతీల వివ

జిల్లా	గ్రామ పంచాయ సంఖ్య
నల్గొండ	844
సూర్యాపేట	475
యాదాద్రి భువనగిరి	421

బెస్ట్ అవైలబుల్ స్కీం కోసం దరఖాస్తుకు ఆహ్వానం

- **జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం జయపాల్ రెడ్డి**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో చదువుకొనుచున్న ఎస్సీ విద్యార్థుల కోసం 2024-25 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థినీ/ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులములు అభివృద్ధి అధికారి ఎం జయపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో సీట్లు 1వ తరగతి (60) (డే స్కాలర్), 5వ తరగతి (రెసిడెన్షియల్) (62)సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ రూ.1,50,000/- లోపు, పట్టణాల్లో వారికి రూ.2,00,000/- లోపు ఉండాలి. ఇతర సర్టిఫికేట్లను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రూమ్ నెంబర్. (5,17), రెండవ అంతస్తు, న్యూ కలెక్టర్ కాంప్లెక్స్, రాయగిరి, యాదాద్రి భువనగిరి కార్యాలయములో 18.05.2024 నుండి 07.06.2024 సాయంత్రము 5-00 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలి. విద్యార్థుల కుటుంబ సభ్యులలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు గాని గతములో బెస్ట్ అవైలేబుల్ స్కీం క్రింద గాని చదువుచున్నట్లయితే ఇప్పుడు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశము లేదనీ తెలిపారు. జూన్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు సంబందించిన డ్రా" జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రా తీయనున్నట్లు తెలిపారు. 1వ తరగతి యందు దరఖాస్తు చేసుకొనుటకు తేది. 01.06.2018 నుండి తేది. 31.05.2019 వరకు జన్మించిన వారు మాత్రమే అర్హులనీ తెలిపారు.

కులగణన తర్వాతే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలి

- **ముదిరాజ్ మహాసభ యూత్ జిల్లా అధ్యక్షులు వల్లపు విజయ్‌కుమార్**



నవతెలంగాణ-భువనగిరి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేసి, పంచాయతీరాజ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతారం గ్రామంలో తన కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ముదిరాజ్ రిజర్వేషన్ అంశాన్ని స్థానిక ఎన్నికలలోపే పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు 22 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని పేర్కొన్నారని, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి పలు సభల్లో సమావేశల్లో ఈ విషయాన్ని ప్రస్తావించారని విజయ్ ముదిరాజ్ గుర్తు చేశారు. ముదిరాజులకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్ అంశం పరిష్కారం కాకుంటే రానున్న కాలంలో ముదిరాజ్ సంఘాలు రాష్ట్రమంతట పెద్ద ఎత్తున ఉద్యమీస్తామని తెలుపుతున్నాను.

వడదెబ్బతో వృద్ధుడు మృతి

నవతెలంగాణ- నల్లగొండ



నల్లగొండ జిల్లా కంచనపల్లి గ్రామానికి చెందిన మలపరాజు కనకయ్య (70) అనే వృద్ధుడు వడదెబ్బతో గురువారం మృతి చెందాడు. వ్యవసాయ బావి వద్దకు పోయి వస్తుండగా హఠాత్తుగా మరణించినట్లు మృతుని కుమారులు మలపరాజు సైదులు, మలపరాజు వెంకన్నలు తెలిపారు.